తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
19 మార్చి 2026
సంపుటి 03
సంచిక 161
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com






https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
19 మార్చి 2026
సంపుటి 03
సంచిక 161
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com

## డ్రోన్ రంగంలో స్వావలంబనకు భారత్ భారీ ప్రణాళిక

- 'మిషన్ డ్రోన్ శక్తి'కు రూ.1800 కోట్ల ప్రతిపాదన
- చైనా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే లక్ష్యం
- రక్షణతో పాటు పౌర వినియోగంలో డ్రోన్ల ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, మార్చి 18 (తరంగాలు ప్రతినిధి):**డ్రోన్ తయారీ రంగంలో స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం "మిషన్ డ్రోన్ శక్తి" పేరుతో భారీ ప్రణాళికను రూపొందిస్తోంది. ఐదేళ్ల కాలానికి సుమారు రూ.1600 కోట్ల నుంచి రూ.1800 కోట్ల వరకు వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. డ్రోన్ సాంకేతికతలో స్వదేశీ పరిశోధన, తయారీ సామర్థ్యాలను పెంచడం ద్వారా ప్రపంచ స్థాయిలో భారత్‌ను ప్రముఖ కేంద్రంగా నిలపడం ఈ ప్రణాళిక లక్ష్యంగా ఉంది. ఈ పథకం కింద డ్రోన్లకు అవసరమైన కీలక భాగాలైన మోటార్లు, సెన్సర్లు, బ్యాటరీలు వంటి భాగాలను దేశంలోనే తయారు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ దేశీయ సంస్థలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోనున్నారు. దీనివల్ల స్వదేశీ సాంకేతికతకు మరింత ఊతం లభించనుందని అధికారులు భావిస్తున్నారు. డ్రోన్ వినియోగాన్ని రక్షణ రంగంతో పాటు పౌర రంగంలో

➤ మిగతా 2వ పేజిలో..

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

**స్వచ్ఛందంగా వెళ్తే రూ. 2.40 లక్షల బోనస్!**




**వాషింగ్టన్, మార్చి 18, 2026 । (తరంగాలు ప్రతినిధి** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను సాగనంపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఒక సంచలన వ్యూహాన్ని అమలులోకి తెచ్చింది. బలవంతపు బహిష్కరణల కంటే, వలసదారులు తమంతట తాముగా దేశం విడిచి వెళ్లేలా ప్రోత్సహించేందుకు భారీ 'ఎగ్జిట్ బోనస్'ను ప్రకటించింది. ఈ పథకం కింద స్వచ్ఛందంగా వెనుదిరిగే వారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లే విమాన ప్రయాణ ఖర్చులను కూడా అమెరికా ప్రభుత్వమే భరించనుంది. ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా గతంలో ఉన్న 1,000 డాలర్ల బోనస్‌ను ఇప్పుడు 2,600 డాలర్లకు పెంచడం గమనార్హం.

ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే

➤ మిగతా 2వ పేజిలో..

## భారత్ వైపు మళ్లుతున్న రష్యా చమురు నౌకలు

**- చైనా వెళ్లాల్సిన ట్యాంకర్లు యూ-టర్న్!**



**న్యూఢిల్లీ, మార్చి 18, 2026 । (తరంగాలు ప్రతినిధి** ప్రపంచవ్యాప్త ఇంధన సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. చైనాకు ముడి చమురును చేరవేయాల్సిన రష్యా ఆయిల్ ట్యాంకర్ 'ఆక్వా టైటాన్' అకస్మాత్తుగా దారి మళ్లి భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు విధించడంతో ఏర్పడిన ఇంధన కొరతను అధిగమించేందుకు, భారత్ తన రష్యా చమురు దిగుమతులను రెండు రెట్లు పెంచడమే ఇందుకు ప్రధాన కారణం.

➤ మిగతా 2వ పేజిలో..



## వెలుగుమట్ల భూదాన్ భూములపై హైకోర్టు స్టేటస్ కో

- యథాస్థితి కొనసాగించాలని కోర్టు ఆదేశాలు
- అసలైన లబ్ధిదారులను గుర్తించాలని సూచన
- ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి గృహం కల్పించాలని తీర్పు

**ఖమ్మం, మార్చి 18 (తరంగాలు ప్రతినిధి** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలోని భూదాన్ భూముల వ్యవహారంపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. భూదాన్ భూములపై ప్రస్తుతం ఉన్న పరిస్థితిని అలాగే కొనసాగించాలని కోర్టు స్టేటస్ కో విధించింది. భూదాన్ భూముల విషయంలో అసలైన లబ్ధిదారులను

➤ మిగతా 2వ పేజిలో..

## హనుమకొండలో దారుణం... తండ్రి, కుమార్తె సజీవదహనం




- కడిపికొండలో తెల్లవారుజామున ఘటన
- కుటుంబ కలహాలే కారణమని అనుమానం
- నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ

**హనుమకొండ, మార్చి 18 (తరంగాలు ప్రతినిధి** : హనుమకొండ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి, కుమార్తె అనుమానాస్పద పరిస్థితుల్లో సజీవదహనమైన ఘటన కలకలం రేపింది. కాజీపేట మండలం కడిపికొండలోని రాజీవ్ గృహకల్పలో గురువారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో ఈ ఘటన వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులను రాజశేఖర్ (54), ఆయన కుమార్తె రాజశ్రీ (24)గా గుర్తించారు. రాజశ్రీ భర్త ప్రవీణ్ ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే అతడు భార్య, మామపై డీజిల్ పోసి నిప్పంటించి ఉండవచ్చని భావిస్తున్నారు.రాజశ్రీకి ప్రవీణ్‌తో

➤ మిగతా 2వ పేజిలో..

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ప్రభుత్వ ప్రమేయం లేదు



- స్టేషన్ బెయిల్ నిబంధనల మేరకే ఇచ్చారు
- కేసు దర్యాప్తుకు ప్రత్యేక బృందం ఏర్పాటు
- ఢిల్లీ పర్యటనలో మీడియాతో సీఎం స్పందన

➤ 2వ పేజిలో..

## పోలవరం నిర్వాసితులకు రూ.226 కోట్ల పరిహారం



- ముంపు గ్రామాల ప్రజలతో సీఎం సమావేశం
- పునరావాస ప్యాకేజీ మూడో విడత చెక్కుల పంపిణీ
- దయాప్రం గోడ పునర్నిర్మాణానికి కొత్త చర్యలు

**పోలవరం, మార్చి 18 ( (తరంగాలు ప్రతినిధి , ):** పోలవరం ప్రాజెక్టు కోసం భూమిని, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితులను గుండెల్లో పెట్టుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులతో ఆయన సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తమ భూములు, ఇళ్లను కోల్పోయిన నిర్వాసితుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వారికి

➤ మిగతా 2వ పేజిలో..



జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం , 19 మార్చి, 2026


## డ్రోన్ రంగంలో స్వావలంబనకు భారత్ భారీ ప్రణాళిక

➢ మొదటి పేజి తరువాయి

కూడా విస్తరించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందిస్తున్నారు. వ్యవసాయం, భద్రత, పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, సరుకు రవాణా వంటి అనేక రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని పెంచే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చర్యలతో దేశంలో డ్రోన్ పరిశ్రమకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం డ్రోన్ తయారీ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడానికి రూ. 120 కోట్ల ఉత్పత్తి ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. ఇప్పుడు ప్రతిపాదించిన మిషన్ డ్రోన్ శక్తి ద్వారా చైనా నుంచి జరిగే దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు భారత్‌ను ప్రపంచ స్థాయి డ్రోన్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

➢ మొదటి పేజి తరువాయి

వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుండి తొలగిస్తారు. ఒక వలసదారుడిని అరెస్ట్ చేసి పంపడానికి ప్రభుత్వానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకం ద్వారా కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని, దీనివల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్ము భారీగా ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. అయితే, ఈ అవకాశాన్ని వదులుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అరెస్ట్ చేసి పంపితే మళ్లీ అమెరికాలో అడుగుపెట్టే అవకాశం ఉండదని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ విధానం ద్వారా సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

## భారత్ వైపు మళ్లుతున్న రష్యా చమురు నౌకలు

షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం, జనవరిలో బాల్టిక్ పోర్టులో లోడ్ అయిన ఈ నౌక దక్షిణ చైనా సముద్రంలో యూ-టర్న్ తీసుకుని, మార్చి 21న న్యూ మంగళూరు పోర్టుకు చేరుకోనుంది.కేవలం 'ఆక్వా టైటాన్' మాత్రమే కాకుండా, 'జౌజౌ ఎన్' అనే మరో భారీ నౌక కూడా తన గమ్యస్థానాన్ని మార్చుకుని భారత పశ్చిమ తీరంలోని సిక్కా వైపు వస్తోంది. ఇది మార్చి 25 నాటికి భారత్‌కు చేరుకోనుంది. అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో రష్యా నుండి చమురు కొనుగోలు చేసేందుకు భారత్‌కు అమెరికా అనుమతి ఇవ్వడం గమనార్హం. ఇంధన నిఘా సంస్థ వోర్టెక్సా లిమిటెడ్ అంచనా ప్రకారం, ఇటీవల చైనాకు వెళ్లాల్సిన సుమారు ఏడు ఆయిల్ ట్యాంకర్లు ఇదే విధంగా భారత్ వైపు మళ్లాయి. ప్రస్తుతం దేశంలోని ప్రధాన రిఫైనరీలన్నీ రష్యా ముడి చమురును భారీగా సేకరించేందుకు పోటీపడుతున్నాయి.

## వెలుగుమట్ల భూదాన్ భూములపై హైకోర్టు స్టేటస్ కో



గుర్తించాలని బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. నష్టపోయిన బాధితులందరికీ భూదాన్ భూముల్లో ఇళ్ల స్థలం మరియు గృహం మంజూరు చేయాలని వారు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ కేసును పరిశీలించిన హైకోర్టు 311 మంది మాత్రమే కాకుండా, అక్కడ ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపింది. అలాగే భూదాన్ భూములపై స్టేటస్ కో కొనసాగించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాహసీల్దార్‌లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు యథాస్థితి కొనసాగించాలని స్పష్టం చేసింది.

## హనుమకొండలో దారుణం... తండ్రి, కుమార్తె సజీవదహనం

2023లో వివాహం జరిగింది. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. కుటుంబంలో తరచూ వివాదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ బృందం సహాయంతో వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలు సేకరించారు. నిందితుడు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.

# పోలవరం నిర్వాసితులకు రూ.226 కోట్ల పరిహారం





న్యాయం జరిగేలా పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పోలవరం ప్రాజెక్టులో అత్యంత ముఖ్యమైన డయాఫ్రం గోడ దెబ్బతిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు సుమారు వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో కొత్త డయాఫ్రం గోడను నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో నిర్వాసితుల సమస్యలను పట్టించుకోలేదని, వరదల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడినా సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు మరియు నిర్వాసితుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో నిర్మాణ పనులను పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం



హైదరాబాద్,మార్చి18 గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతి పక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవా దాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయి హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ప్రభుత్వ ప్రమేయం లేదు

**ఢిల్లీ, మార్చి 18 (తరంగాలు ప్రతినిధి** : మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల ప్రకారం స్టేషన్ బెయిల్ ఇచ్చినట్టు తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తనకు ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్టు సీఎం వెల్లడించారు. చట్ట ప్రక్రియ ప్రకారమే ఈ కేసులో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎంపీ పుట్టా మహేశ్‌కు కూడా నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ లభించిందని వివరించారు.

రాజకీయ పరిస్థితులపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. 2029లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ముందుగానే అమల్లోకి వస్తే ఆనందిస్తామని తెలిపారు. ఇక ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కాంగ్రెస్ అగ్రనేతలను కలిశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమై రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సహా ఇతర నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలకు ముఖ్యమంత్రి పరిచయం చేశారు.



THARANGALU DAILY NEWS
గురువారం , 19 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 18,(తరంగాలు)** మండల కేంద్రం లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య ప్రభుత్వం రైతుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో తీవ్ర ఆలస్యం చేయడం అనేది రైతులపై ప్రత్యక్ష ద్రోహమని విమర్శించారు.రైతులు అప్పుల భారంతో, పెరిగిన సాగు ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ సమయంలో ప్రభుత్వం మాటలు తప్ప పనులు చేయడం లేదని, కేవలం హామీలకే పరిమితమైందని ఆరోపించారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులను సమీకరించి భారీ స్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.మొక్కజొన్న రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు మధ్యవర్తుల చేతిలో దోపిడీకి గురవుతున్నారని అన్నారు. కనీస మద్దతు ధర అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల శ్రమను విలువ చేయని పాలన కొనసాగుతోందని ఘాటుగా విమర్శించారు.
తక్షణమే ప్రతి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వమే నేరుగా పంట కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రోడ్లపైకి దిగి పోరాటాలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు నక్క యాకయ్య,నక్క దూడయ్య,వేల్పుల ఐలయ్యఅన్నపు ప్రభాకర్,నక్క వేణు,నక్క లింగమూర్తి,ప్రభాకర్,రాపర్తి రాజయ్య,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

## ఉగాది సందర్భంగా జిల్లావాసులకు శుభాకాంక్షలు తెలిపిన దామల్ల సత్యం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మార్చి 18**
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్, ఫులే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామల్ల సత్యం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది పండుగ కొత్త ఆరంభాలకు ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహం, ఆశలు నింపే పవిత్ర సందర్భంగా అభివర్ణించారు. రాబోయే సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు. సమాజ అభివృద్ధికి యువత కీలక పాత్ర పోషించాలని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అలాగే సమానత్వం, సామాజిక న్యాయం విలువలను పాటిస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అందరూ కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఐశ్వర్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## గొలుసుల సంతోష్‌ను పరామర్శించిన 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**వరంగల్ ప్రతినిధి, మార్చి 18,తరంగాలు** : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1 గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్ తల్లి గొలుసుల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుకున్న 14వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి స్వగ్రామమైన పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని నివాసానికి వెళ్లి మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పత్రి రాజేష్, ఎనుమాముల గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, ఎన్టీఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఎస్సార్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్, సుందరయ్య నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు త్రికోవేల శ్రీను, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుంభం శివపటేల్, నర్సింగోజు నరేంద్ర చారి, బండ్ల సురేందర్, రచ్చ శ్రీకాంత్, సౌరం ప్రభాకర్, సౌరం మాణిక్యం, దామెర అభికేశం, సోషల్ మీడియా నాయకులు గంధం సారంగపాణి, యూత్ నాయకులు రాకేష్, భరత్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య భోజనాలు



జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 18,(తరంగాలు): ఇది ప్రతి నెలా వచ్చే ఒక ముఖ్యమైన తిథి, ఇక్కడ సూర్యుడు,చంద్రులు ఒకే రేఖాంశంపై ఉంటారు. దీనిని పితృదేవతలకు తర్పణాలు వదలడానికి, ఆధ్యాత్మిక సాధనలకు, శుభకార్యాలకు కొన్ని ప్రత్యేక అమావాస్యలు అత్యంత అనుకూలమైనవని. ప్రతి నెల ఆర్యవైశ్య సంఘం జఫర్గడ్ ఆధ్వర్యంలో. అమావాస్య రోజు సుమారు 500 మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అంచూరి యుగేందర్,ఇమ్మడి అశోక్, గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి నాగరాజు, బెల్దే హరి శంకర్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజయ్య, బజ్జూరి చల్మయ్య, గందె మురళి,దాంశెట్టి ప్రసాద్ ,మహిళా ప్రతినిధులు అంచూరి కమల, ఇమ్మడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి:టేకులపల్లి పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మార్చి 18**
టేకులపల్లి మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయిలో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ, విద్యార్థుల పఠన సామర్థ్యం, పాఠశాలల మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా తనిఖీలు చేపట్టారు.ముందుగా టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు శాతం, పర్యవేక్షణ చర్యలను సమీక్షించారు. ఈ కేంద్రానికి కేటాయించిన 180 మంది విద్యార్థులు పూర్తిగా హాజరైనట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నిర్వహించాలనీ, మాస్ కాపీయింగ్‌కు ఎటువంటి అవకాశాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని హెచ్చరించారు.పాఠశాల భవనాలను పరిశీలించిన సందర్భంగా స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, ఆవరణలో పరిశుభ్రతలేమి గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, భవనాలకు అవసరమైన మరమ్మత్తులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులను సందర్శించి 9వ తరగతి విద్యార్థుల ఇంగ్లీష్, తెలుగు పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. పాఠ్యాంశాలను సరిగా చదవలేకపోతున్న విద్యార్థులను గమనించి ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల పఠన సామర్థ్యం వారి భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాలలోని కిచెన్ షెడ్, వాటర్ ప్లాంట్, గ్యాస్ సిలిండర్లు, ఆర్ఓ ప్లాంట్ వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. అవసరమైన చోట మరమ్మత్తులు చేయడం లేదా కొత్త ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రతి పాఠశాలలో సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. వంటగదిలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సమీక్షించారు.ఈ పర్యటనలో భాగంగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. శిబిరంలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది, నిర్వహించిన వైద్య పరీక్షలు, లబ్ధి పొందిన రోగుల వివరాలను తెలుసుకున్నారు. సుమారు 200 మంది శిబిరాన్ని సందర్శించగా, 100 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. బీపీ, షుగర్, ల్యాబ్ పరీక్షలు, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, డెంటల్, ఆప్తమాలజీ సేవలను కలెక్టర్ సమీక్షించారు. అవసరమైన మందులు ఉచితంగా అందించడంతో పాటు, అవసరమైతే పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తహసీల్దార్, ఎంపీడీవో, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, మెడికల్ అధికారి డాక్టర్ వెంకటేష్, డాక్టర్ దేవా, సిహెచ్ఓ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తాద్ ప్రీ ఈవెంట్‌లో కుల ప్రస్తావన

### క్షమాపణలు చెప్పిన పార్థిబన్

'ఉస్తాద్ భగత్ సింగ్' ఈవెంట్‌లో తన స్పీచ్‌లో ఉపయోగించిన పదాలపై నటుడు, దర్శకుడు పార్తిబన్ క్షమాపణలు చెప్పారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో విలన్‌గా నటించిన పార్తిబన్ ఆ ఈవెంట్‌లో మాట్లాడిన స్పీచ్‌పై విమర్శలు వచ్చాయి. తనను తాను వేదికపై పరిచయం చేసుకుంటూ కులం పేరును ప్రస్తావించారు. అలా మాట్లాడినందుకు క్షమాపణలు చెబుతూ తాజాగా పోస్ట్ పెట్టారు. నేను తప్పు చేస్తే వెంటనే సరిదిద్దుకునే వ్యక్తిని. నిజం చెబుతున్నాను.. ఉద్దేశపూర్వకంగా అలా మాట్లాడలేదు. నేను కులవ్యవస్థను తప్పుపడుతూ ఎన్నో సినిమాలు చేశాను.

## షోలేను వందరెట్లు మించిన మూవీ

### 'ధురంధర్ 2' పై ఆర్జీవి రివ్యూ

'ధురంధర్ 2' కోసం ఎదురుచూస్తోన్న ప్రేక్షకుల్లో జోష్ పెంచుతూ.. వారి అంచనాలను రెట్టింపు చేసేలా పోస్ట్ పెట్టారు దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. 'ధురంధర్' మొదటిభాగం వచ్చినప్పటినుంచి వరుస పోస్ట్‌లతో చిత్రబృందంపై ప్రశంసలు కురిపిస్తోన్న ఆయన.. తాజాగా దీని రెండో భాగం చూసినట్లు వెల్లడించారు.'రాత్రి 'ధురంధర్ 2' చూశాను. ఆడియో, విజువల్ అన్నీ కట్టిపడేసేలా ఉన్నాయి. ఇది కచ్చితంగా 'షోలే' సినిమా కంటే వంద రెట్లు అద్భుతంగా ఉంది.




# భయాన్ని జయిస్తే విజయం మీదే





- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధికి 'స్ఫూర్తి కార్యక్రమం'

వరంగల్ ప్రతినిధి,18 మార్చి, తరంగాలు : విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల పెంపొందనకు, మానసిక దృఢత్వం అభివృద్ధికి 'స్ఫూర్తి' కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.
ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం వరంగల్ పట్టణంలోని ప్రభుత్వ సీకేఎం కళాశాలలో నిర్వహించిన 'స్ఫూర్తి' కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా కళాశాల ఎన్సిసి కాండేట్ల చేత కలెక్టర్ డాక్టర్ సత్య శారద గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ధర్మారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. వరప్రసాద్, డిబీసీడీఓ పుష్పాలత, ఆర్డీవో సుమలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని అన్నారు. భయాన్ని జయిస్తే విజయాన్ని అందుకోవడం సులభమవుతుందని, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు.కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ విద్యార్థులతో పాటు సమీప ప్రభుత్వ పాఠశాల 6వ నుండి 8వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, పోటీ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ప్రేరేపించారు.శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా సమానంగా అవసరమని పేర్కొంటూ, పర్సనాలిటీ డెవలప్మెంట్, స్ట్రెస్ మేనేజ్మెంట్, టైమ్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, వారిని సృజనాత్మకంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జి రామిరెడ్డి, ఆర్డిఓ సుమ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పలత, కార్పొరేటర్ బసవరాజ్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి, డాక్టర్ వరప్రసాద్, కెప్టెన్ డాక్టర్ సతీష్, లైబ్రేరియన్ అనిల్, విజయపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కళాశాల ఎన్సిసి క్యాడేట్స్, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్వేరోస్ ఆధ్వర్యంలో జ్ఞానం ముగ్గుల పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ ప్రతినిధి, మార్చి 18,తరంగాలు** :స్వేరోస్ ఆధ్వర్యంలో జ్ఞానం ముగ్గుల పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు. స్వేరోస్ నెట్వర్క్ పవిత్ర మాసం ( భీమ్ దీక్ష ) మహనీయుల జన్మదిన,వర్ధంతులను తలచుకుని జరుపుకుంటారని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ్ దీక్షలో భాగంగా వివిధ కార్యక్రమాలు జరుపుకుంటారని,వాటిలో జ్ఞానముగ్గులు అనే కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ సమీపంలో మార్చి 22న నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్ఞానముగ్గుల కన్వీనర్ దుడేల సిద్దు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు శనిగరపు శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద మనోజ్ , హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లూరి సురేష్, బహుజన విద్యార్థి సంఘం హనుమకొండ అధ్యక్షుడు బొట్ల మనోహర్, ఏ బి ఎస్ ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు అడ్డ రాజేష్ , వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంబాల అఖిల్, సజన్, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకల్లో నిమ్మాని శేఖర్ రావుకు ఘన స్వాగతం

- నిమ్మాని శేఖర్ రావు కు శాలువా కప్పి సన్మానం చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 18,తరంగాలు** : ఐనవోలు మండలం పంతిని గ్రామంలో బోనాల పండుగ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మాని శేఖర్ రావు కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ నిమ్మాని శేఖర్ రావు ను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, భక్తులు ఆయనకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ బాంధవులు,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పి డి ఎస్ యూ ఇల్లందు మండల కమిటీ ఎన్నిక



**ఇల్లందు ప్రతినిధి మార్చి18,( తరంగాలు):** ఇల్లందు ఐఎఫ్టియు ఆఫీసులో జరిగిన సమావేశంలో పిడిఎస్ యూ నూతన మండల కమిటీని ప్రకటించటం జరిగింది.అధ్యక్షులు గా మోక్షిత్ సాయి, కార్యదర్శిగా లక్ష్మీనరసింహ, సహాయ కార్యదర్శిగా రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఆయుష్, సభ్యులుగా రామ్ చరణ్, సాయి చరణ్ , కార్తీక్, హర్షవర్ధన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో నూతనంగా ఎన్నుకోబడిన నాయకత్వం మండలంలోని విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలు,విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ చదువుతో పాటు పోరాటాలను కూడానిర్వహించాలని,క్రమశిక్షణతో సమ సమాజ స్థాపన కోసం ఈ దశ నుంచే కృషి చేయాలని తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి విద్యను వ్యాపారంగా మార్చారని విమర్శించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ కళాశాలలో, విద్యాలయాల్లో, హాస్టల్స్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు గంగాదర గణేష్ , ప్రేమ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
గురువారం , 19 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి





- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- హసన్ పర్తి సంస్కృతి విహార్ లో డిఆర్డిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**హనుమకొండ ప్రతినిధి,18 మార్చి, తరంగాలు :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబంతోపాటు గ్రామాభివృద్ధి సాధించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి సంస్కృతి విహార్ లో కాకతీయ మహిళా సమైక్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహిళలు గత 20 సంవత్సరాలలో కంటే ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. కాకతీయ మహిళా సమాఖ్య ద్వారా ఒక లక్ష 16 వేల 576 సభ్యులు ఉండటం, బ్యాంకు లింకేజీ రుణాలు 460 కోట్ల రూపాయలు పొందడం హర్శణీయమని పేర్కొన్నారు. గ్రామ సమైక్య సంఘాల ద్వారా జిల్లాలోని 12 మండలాల్లో 12 బస్సులను కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు, పెట్రోల్ బంకు, సోలార్ ప్లాంట్ నిర్వహణ, తదితర కార్యక్రమాలు మహిళల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సమాఖ్యలకు కల్పిస్తున్న వివిధ పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం సంతోషకరమని అన్నారు. బస్సులు కొనుగోలు చేయడం ద్వారా ఒక్కో సంఘానికి ప్రతి నెల 70 వేల రూపాయల వరకు ఆదాయం రావడం ద్వారా ఆయా సంఘాలను బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులు ఇతర రాష్ట్రాల్లో గ్రామ సమైక్య సంఘాలకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా ఆయా కుటుంబాలు ఇతరులపై ఆధారపడకుండా జీవనం సాగించడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లో లేని సభ్యులను కూడా చైతన్యపరిచి సంఘాలలో చేర్పించడం ద్వారా వారి కుటుంబ జీవన విధానంలో కూడా మార్పు రావడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తాత్కాలిక కుటుంబ అవసరాలతో పాటు వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడంలో మహిళా సమైక్య సంఘాలు తోడ్పాటు అభినందనీయమన్నారు. గతంలో మహిళలు మగ వారిపై ఆధారపడి జీవనం సాగించడం ద్వారా మహిళలకు గౌరవంతో పాటు ఆర్థికంగా ఇబ్బందిగా గురి కావడం జరిగిందని...కానీ నేడు మహిళలు మహిళా సమైక్య సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు పొంది కుటుంబ అవసరాలతో పాటు సమాజంలో నైతిక విలువలు పెంపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా పెంపొందింపబడ్డాయని వారి నైపుణ్యాన్ని అనుసరించి ఆయా రంగాలలో, ఎంచుకున్న వృత్తులపై పెట్టుబడి పెట్టడం ద్వారా మహిళలు మరింతగా అభివృద్ధి చెందడం సంతోషదాయకమని అన్నారు. గ్రామ సమైక్య ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. సంస్కృతి విహార్ లో నూతనంగా నిర్మిస్తున్న కాకతీయ మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను,తహసిల్దార్ కిరణ్ కుమార్,కాకతీయ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు సుమలత, కార్యదర్శి సుజాత, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మారి రేయాన్ష్ పౌర్ణమిలా జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 18,(తరంగాలు):** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ లో డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆదేశాను మేరకు జఫర్గడ్ జామా మసీదులో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ మనుమడు చిలుక మారి రేయాన్ష్, మనుమరాలు చిలుక మారి పౌర్ణమి ల జన్మదిన సందర్భంగా పూర్ణచందర్ స్వత సహాయంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అలాగే కులాల మతాల కు అతీతంగా మనమంతా మానవజాతికి చెందిన వారము కావున కలిసికట్టుగా ఉండాలని జామ మసీదులో మామిడాల పూర్ణ చందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుల మోహన్ రావు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి అన్వూర్ యుగంధర్, కోశాధికారి నేర్పు బాలరాజు, జీవిస్టి కోఆర్డినేటర్ కే శివ ప్రసాద్, జైంట్ సెక్రటరీ మెరుగు బాల రాజు,జి.ఎల్.టి కోఆర్డినేటర్ రోడ్డ రాజు, పి ఆర్ ఓ బోనగిరి శ్రవణ్ కుమార్, డైరెక్టర్ దాంశెట్టి సోమేశ్వర్, ముస్లిం ప్రతినిధులు,కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగాలకు రుణాల పెంపు అవసరం - కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మార్చి 18**
జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలని కలెక్టర్ అంకిత్ బ్యాంకులను ఆదేశించారు. డీఎల్ఆర్సీ సమావేశంలో డిసెంబర్ 2025 నాటికి ?4945 కోట్ల లక్ష్యానికి ?4010 కోట్లు (81.10%) సాధన నమోదైనట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో 85.65% సాధన నమోదైనప్పటికీ పంట రుణాల పంపిణీ పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, ఎన్పీఏల తగ్గింపు, గ్రామీణ స్థాయిలో బ్యాంకింగ్ సేవల విస్తరణపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు.

# యాసంగి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు



- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18,తరంగాలు :** యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణ పై వ్యవసాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని నిక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో దాన్యము డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నేరుగా మిల్లర్ల వద్దకు గాని ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రం వద్ద గాని సకాలంలో డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రెటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,మార్చి 18,తరంగాలు :** పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది పండుగ తెలుగు ప్రజల కొత్త సంవత్సర ఆరంభానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి నెలకొని, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు.జిల్లా అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ ఉగాది సందర్భంగా ప్రతి ఒక్కరూ సాంప్రదాయాలను పాటిస్తూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ మమత సోమయ్య





**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 18,(తరంగాలు):** మండలం లోని హిమ్మత్ నగర్ అంగన్వాడీ కేంద్రం.3. లో ప్రిస్కూల్ పిల్లలకు. యూనిఫామ్ పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమన్న. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ అంగన్వాడీ లో చదివేపిల్లలకు గవర్నమెంట్ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ గర్భిణీ బాలింత లకు మంచి పోషకాలు ఉన్న ఆహారం అందిచడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ జఫర్గడ్ సెక్టర్ సూపర్వైజర్ తాటికొండ అనిత, సురేష్, పాల్గొన్నారు. ఉపసర్పంచ్ ఇంతల రాజు,గ్రామ కార్యదర్శి భానుప్రియ,వార్డు మెంబర్స్ సి హెచ్ నాగయ్య,సి హెచ్ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్ టీ రాజమణి, రాజమణి. హెచ్ విజయలక్ష్మి. టీ శారదా ఎండీ జారిన బేగం, ఆయా, ఇ. వినోద, ఆయా, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ






- మంత్రి కొండా సురేఖ
- పేద ముస్లింలకు రంజాన్ కానుకల అందజేత
- నియోజక వర్గానికి ఎక్కువ మొత్తం లో దుస్తుల కిట్ ల కేటాయింపు పట్ల హర్షం

**వరంగల్ ప్రతినిధి,18 మార్చి, తరంగాలు :** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో బుధవారం క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన “ఈద్ కా తోఫా” కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లిం లకు దుస్తులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం పరస్పర ప్రేమ, దయ, త్యాగానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ముఖ్యమంత్రి మైనారిటీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కొనియాడిన మంత్రి మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు 3500 “ఈద్ కా తోఫా”లను అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈద్ కా తోఫా ల అందజేత వల్ల నిరుపేద ముస్లిం లు పండగను సంతోషం గా ఆనందం గా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, రంజాన్ మనుషుల్లో మనస్ఫూర్తి, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. పండుగలు మనలను ఒకటిగా కలిపే వేదికలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ఖాన్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్ బస్వరాజు కుమార స్వామి ఆర్ డి వో సుమ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# సీబీయూడి యాప్‌లో వివరాలు నమోదు చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 18,తరంగాలు :** ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథ, టీ ఫైబర్, టెలికాం సంస్థలు కేబుల్స్, సంబంధిత శాఖల పనులకు చేపట్టే తవ్వకాల కోసం కాల్ బిఫోర్ యు డిగ్ ( సీబీయూడి) అనే యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటీ అధికారులు, వివిధ టెలికాం ప్రతినిధులతో అండర్ గ్రౌండ్ కేబుల్స్, సంబంధిత శాఖల సంబంధించిన పనుల నిమిత్తం తవ్వకాలకు సంబంధించిన అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు, టెలికాం సంస్థలు సంబంధిత పనుల నిమిత్తం తవ్వకాలకు ముందు కాల్ బిఫోర్ యు డిగ్ యాప్ లో వివరాలు నమోదు చేయడం ద్వారా వాటి సమాచారం ఏయే ప్రాంతంలో అనేది తెలుస్తుందన్నారు. కేబుల్స్, ఇతరత్ర అండర్ గ్రౌండ్ లో ఉన్న వాటికి నష్టం వాటిల్లకుండా సంబంధిత శాఖలు, టెలికాం సంస్థలు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లు అస్తవ్యస్తంగా ఉంటున్నాయని, క్రమపద్ధతి లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, మున్సిపాలిటీ ఈఈ రవికుమార్, ఆర్ అండ్ బి ఏ ఈ ఉదయ్ కుమార్, టీ ఫైబర్, బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్, వోడాఫోన్, తదితర టెలికాం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఘనంగా ఉగాది వేడుకలు




- ప్రిన్సిపల్ - ఎన్. రాజేష్

**తరంగాలు, మార్చి:18, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉగాది పండుగ పురస్కరించుకొని తెలుగువారి సంవత్సరాది చైత్ర శుద్ధ పాడ్యమి నాడు బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజుగా షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడితో జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని సందేశాన్ని ఇచ్చే పండుగగా ఉగాదికి ఎంతో విశిష్టత ఉంది. ఈరోజు కొత్త ఆశలు, ఆకాంక్షలతో వసంత రుతువును ఆహ్వానిస్తారు. ఈ పండుగను పురస్కరించుకొని గీతాంజలి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలలో పాల్గొన్నారు. అందరికీ ఒకరికొకరు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మన తెలుగువారి ఆచార, వ్యవహారాలకు ఊపిరి పోశారు. అనంతరం ఉగాది పచ్చడి ఎంతో నిష్టగా తయారు చేసి, ఎంతో ఇష్టంగా సేవించారు. ఈ కార్యక్రమానికి గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు గారు పాల్గొని అంతరించిపోతున్న మన ఆచార వ్యవహారాలు కాపాడడం మన ధర్మం అని తెలియజేశారు. మన పెద్దలు చెప్పిన, చేసిన ప్రతి వేడుకలు, పండుగలలో ఆనందంతో పాటు ఆరోగ్యం కూడా ఉంటుందని ఈ ఉగాది పచ్చడి సేవించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి తద్వారా వేసవికాలం అంతా ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ఎన్. రాజేష్ మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారికి తొలి పండుగ అని ఈ పండుగలో ఎంతో పరమార్థం దాగి ఉందని అందుకు సంకేతంగా తీపి, పులుపు, చేదు, వగరు, కారం, ఉప్పు వేసి మన జీవితంలోని అనుభవాలు ఈ విధంగానే ఉంటాయని తెలుపుతూ వివరించారు. అందుకే అందరూ అన్ని అనుభవాలను అనుభవించి తద్వారా లభించే ఫలితాలు ఎలాంటివైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను మరియు పంచాంగం గురించి మరియు రాశుల యొక్క గమనాలను విద్యార్థులకు తెలియజేసి తెలుగువారి పండుగల పట్ల విద్యార్థులకు, రాబోయే తరాల వారికి అర్థమయ్యే విధంగా విషాధీకరించారు.

# పారిశ్రామిక అభివృద్ధికి వేగం పెంచాలి

- హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




**హనుమకొండ ప్రతినిధి,18 మార్చి,తరంగాలు :** పారిశ్రామిక అభివృద్ధికి వేగం పెంచాలని హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. హనుమకొండ జిల్లా పారిశ్రామిక ప్రగతిపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు, పారిశ్రామిక అనుమతుల పురోగతిపై జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాలు, అలాగే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్ ) పోర్టల్‌కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్ ) పోర్టల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, యువతలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిట్ ) పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు

. ఈ సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర

**హైదరాబాద్, మార్చి 18,తరంగాలు :** ఉగాది పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాల 60 ఏండ్ల కాలచక్రంలో శ్రీపరాభవ 40వదని, తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగల్లో ఉగాది(యుగాది) కూడా ఒకటని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ”యుగ”అనగా కాలమని,”ఆది”అంటే ఆరంభం అని,కొత్త సంవత్సరం ప్రారంభమని,ఈ పర్వదినాన్ని చైత్రమాసం శుక్ల పాడ్యమి నాడు తెలుగు ప్రజలు ఉగాది (యుగాది)గా పూర్వకాలం నుంచి జరుపుకుంటున్నామని ఎంపీ రవిచంద్ర



చెప్పారు. షడ్రుచులతో (ఆరు రుచులు) కూడిన ఉగాది పచ్చడిని కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి సేవిస్తూ కొత్త ఏడాది ఫలాలను తెలిపే పంచాంగ శ్రవణంలో పాల్గొంటూ ఆనందోత్సాహాల మధ్య పండుగను ఘనంగా జరుపుకుందామన్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కుటుంబాలలో ఆర్థిక, ఆరోగ్య,సంతోషాలు నింపాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు. ఈ పర్వదినం సందర్భంగా ఇరు రాష్ట్రాల వాసులు, దేశం నలుమూలల, విదేశాలలో నివసిస్తున్న,స్థిరపడినతెలుగు ప్రజలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

THARANGALU DAILY NEWS
గురువారం , 19 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# పారా క్వాట్ విషం సేవించిన యువతికి ప్రాణాపాయం

**•యశోదా ఆసుపత్రిలో బహుళ వైద్య నిపుణుల సమన్వయ చికిత్సతో ప్రాణరక్షణ**

**నల్లగొండ అర్బీ, మార్చ్ 18,తరంగాలు :** పారా క్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన విషపదార్థాన్ని సేవించిన 28 ఏళ్ల యువతికి యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లో సమయానికి అందించిన అత్యాధునిక వైద్య చికిత్స మరియు బహుళ నిపుణుల సమన్వయ వైద్య సేవలతో ప్రాణాలు కాపాడగలిగారు. పారా క్వాట్ విషపూరితం శరీరంలోని కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు మరియు జీర్ణాశయ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదకరమైన రసాయనం. సమయానికి చికిత్స అందించకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయి. ఇటీవల ఒక ఘటనలో 28 ఏళ్ల మహిళ సుమారు 10--15 మిల్లీలీటర్ల పారా క్వాట్ విషపదార్థాన్ని సేవించినట్లు సమాచారం. ఆమెను మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి ఒకసారి హీమోపర్‌ఫ్యూషన్ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమెను యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌కు తరలించారు. అక్కడ జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు పుల్మనాలజీ నిపుణుల బృందం సమన్వయంతో ఆమెకు అత్యవసర చికిత్స ప్రారంభించారు.కేసు వివరాలు28 ఏళ్ల మహిళ పారా క్వాట్ విషపదార్థం (సుమారు 10--15 మి.లీ.) సేవించినట్లు అనుమానంతో మొదట స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి ఒకసారి హీమోపర్‌ఫ్యూషన్ చేశారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. ఆసుపత్రిలో చేర్చిన తరువాత చేసిన వివరణాత్మక వైద్య పరీక్షల్లో ఆమెకు తీవ్రమైన కిడ్నీ దెబ్బతినడం (అక్యూట్ కిడ్నీ ఇంజరీ -- ఏకేఐ)తో పాటు జీర్ణాశయ శ్లేష్మక పొర దెబ్బతిన్నట్లు గుర్తించారు. గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుల సూచన మేరకు చేసిన యూపర్ జీ ఐ ఎండోస్కోపీ పరీక్షలో ఈరోసివ్ గ్యాస్ట్రిటిస్ మరియు గ్రేడ్--డి ఈసోఫగైటిస్ ఉన్నట్లు తేలింది. ఇది విషపూరితం కారణంగా కడుపు మరియు ఆహారనాళంలో తీవ్రమైన వాపు ఏర్పడినట్లు సూచిస్తుంది. ల్యాబ్ పరీక్షల్లో వైట్ బ్లడ్ సెల్స్ పెరగడం మరియు కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గడం గమనించారు. యూరిన్ డైథియోనైట్ పరీక్ష పాజిటివ్ రావడంతో పారా క్వాట్ విషపూరితం నిర్ధారణ అయింది.నిర్ధారణ.చికిత్స అనంతర పరిస్థితిచికిత్సకు రోగి క్రమంగా స్పందించింది. కిడ్నీ పనితీరు మెరుగుపడుతూ రావడంతో పాటు హెపటైటిస్ లక్షణాలు కూడా తగ్గాయి. ఆమెకు సాఫ్ట్ డైట్ ఇవ్వగా బాగా సహించింది. రైల్స్ ట్యూబ్ మరియు ఫోలీస్ క్యాథెటర్ తొలగించారు. క్రమంగా ఆమె శారీరకంగా కోలుకొని స్వయంగా నడిచే స్థితికి వచ్చింది. పరిస్థితి మెరుగుపడడంతో అవసరమైన మందులు మరియు ఫాలోఅప్ సూచనలతో కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు డిశ్చార్జ్ చేశారు.వైద్యుల అభిప్రాయాలు "పారా క్వాట్ విషపూరితం అత్యంత ప్రమాదకరమైనది. ఇది కిడ్నీలు, ఊపిరితిత్తులు, కాలేయం మరియు జీర్ణాశయ వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. సమయానికి హీమోపర్‌ఫ్యూషన్ మరియు సమగ్ర వైద్య చికిత్స అందించడం ద్వారా మాత్రమే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. ఈ కేసులో సమయానికి రిఫర్ చేయడం, హీమోపర్‌ఫ్యూషన్, డయాలసిస్ మరియు నిరంతర పర్యవేక్షణ వల్ల రోగి పరిస్థితి స్థిరపడింది.




డా. గుత్తా శశిధర్ రెడ్డి, కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్
పారా క్వాట్ విషపూరితం కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. సమయానికి నెఫ్రాలజీ జోక్యం మరియు డయాలసిస్ చికిత్స ద్వారా కిడ్నీ పనితీరును కాపాడవచ్చు.
డా. జి. సుధాకర్, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్
పారా క్వాట్ సేవించడం వల్ల జీర్ణాశయం మరియు ఆహారనాళం తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఎండోస్కోపీ ద్వారా త్వరగా నిర్ధారణ చేసి సరైన చికిత్స అందించడం చాలా అవసరం. డా. కిషన్ నున్నవాతా, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఉ హెపటాలజిస్ట్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్
ఈ విషపూరితం ఊపిరితిత్తులపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. సమయానికి పుల్మనాలజీ చికిత్స అందించడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలను నియంత్రించగలిగాం.డా. ఉగంధర్ భట్టు, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్ పేట్ఫలితండిశ్చార్జ్ సమయంలో రోగి ఆరోగ్యం స్థిరంగా ఉంది. ఆమె సాధారణంగా ఆహారం తీసుకుంటూ కిడ్నీ మరియు కాలేయ పనితీరు మెరుగుపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. తదుపరి ఫాలోఅప్ కోసం రక్తపరీక్షలు, రీనల్ ఫంక్షన్ టెస్టులు, ఏబీజీ మరియు ఛాతీ ఎక్స్‌రే చేయించుకోవాలని సూచించారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ కేసు ద్వారా అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ విషప్రయోగాలను సమర్థంగా నిర్వహించడంలో మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉన్న ఆధునిక క్రిటికల్ కేర్ సదుపాయాలు మరియు మల్టీ-డిసిప్లినరీ వైద్య నైపుణ్యం మరోసారి వెల్లడయ్యాయి. విషప్రయోగం వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ధారణ, హీమోపర్‌ఫ్యూషన్ మరియు డయాలసిస్ వంటి అధునాతన చికిత్సలు, అలాగే జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు పల్మనాలజీ నిపుణుల సమన్వయంతో అందించిన వైద్య సేవలు రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, యశోద హాస్పిటల్స్ అన్ని శాఖల్లో హీమోపర్‌ఫ్యూషన్, డయాలసిస్, అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్లు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండి పారాక్వాట్ వంటి అత్యంత విషపూరిత పదార్థాల వల్ల కలిగే సంక్లిష్ట కేసులను కూడా సమయానికి సమగ్ర వైద్య సేవలతో విజయవంతంగా నిర్వహించగలమని తెలిపారు.

## ఉగాది - వసంత విభావరి"



వసంత విభావరిలో విరిసిన వెలుగుల వేళ,
పచ్చని ప్రకృతి పులకించి నవ్విన వేళ,
గడపల గర్భగృహమున మంగళ స్వరమై
తెలుగు తల్లి పండుగగా ఉగాది అవతరించె.
మామిడి తోరణాల పచ్చని తంతువులలో
ఆశల అలలు అలరిస్తూ ఊగుచుండగా,
వేప పుష్పాల చేదు గర్భిత గంధములో
జీవన సత్యాల గూఢార్థం మౌనమై నిలిచె.
కోకిల కూయు కంఠమున కలకల
రాగములు
ప్రకృతి మంగళ ధ్వనులై పరిమళించగా,
వసంత సమీర మృదుస్పర్శ సన్నిధిలో
నూతన సంవత్సర స్వప్నాలు సుస్వాగతించె.
మామిడి--వేపల మేళన రసమూర్తిగా
ఉగాది పచ్చడి రూపమై వెలిసిన వేళ,
చేదు--తీపి--పులుపు--కారం--ఉప్పుల రుచులలో
జీవిత చక్రం సత్యమై ప్రతిధ్వనించె.
సంస్కృతి సుమములు వికసించు వేళ,
సంప్రదాయ దీపములు ప్రకాశించు వేళ,
ప్రకృతి--మనుజ బంధమది పావనమై
భూమి ఒడిలో నిత్యమై నిలిచియుండె.
అందుకే ప్రతి ఉగాది ప్రబోధమై,
పచ్చని మామిడి పుటల పలుకులలో,
వేప పుష్ప సుగంధ విరిసిన వేళ,
కోకిల గానామృత తరంగములలో,
ప్రకృతి సాక్షిగా మన జీవన గాథకు
కొత్త ఆది -- కొత్త ఆశ -- కొత్త మార్గమై నిలిచె.
ప్రకృతితో కలిసి జీవిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, కొత్త ఆశలతో ముందుకు సాగాలి అని కోరుకుంటూ
మీకు మీ కుటుంబ సభ్యులకు పకృతి మెచ్చిన ఉగాది పండుగ శుభాకాంక్షలు.
రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9

# మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**•మంత్రి కొండా సురేఖ**

**•దావతే ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

**వరంగల్ ప్రతినిధి,18 మార్చి, తరంగాలు :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బి నగర్‌లోని ఏ1 ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా పండ్లు అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కొనియాడారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలు పరస్పర సౌహార్దాన్ని పెంపొందిస్తూ సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని మంత్రి తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందుకు కేటాయించిన నిధులను స్థానిక ఇమాములు, మౌజంలకు అందజేసి, అదేవిధంగా, తన స్వంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సీ కొండా మురళీధర్ రావు సోదరభావాన్ని చాటుకున్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఈద్గాహ్‌ల అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి కొండా సురేఖకు స్థానిక కార్పొరేటర్ ఫుర్ఖాన్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్డీవో సుమ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ముస్లిం మత పెద్దలు, మహిళలు మరియు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# సంస్కృతి, విజ్ఞానం, ఆరోగ్యం కలగలిపితే 'ఉగాది'

**• ఎన్ఎస్ఆర్ స్కూల్ సైన్స్ అధ్యాపకులు ఓదెల చంద్రమౌళి**

**వరంగల్ ప్రతినిధి , మార్చి 18, తరంగాలు :** ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను, పండగల ప్రాశస్త్యం పక్కనపెట్టి నేటి యువత ఆధునిక హంగులకు అలవాటు పడటం విచారకరమని ఎన్ ఎస్ ఆర్ స్కూల్ సైన్స్ అధ్యాపకులు ఓదెల చంద్రమౌళి అన్నారు. ఉగాది పండగ ప్రాముఖ్యతను బుధవారం మీడియాతో పంచుకున్నారు. ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. ఉగాది పండుగ వారాల్లో మొదలు. ఆదివారంనెలల్లో మొదలు. చైత్రమాసం సంవత్సరానికి ఆది. ఉగాది ఈ రోజు నుంచే కొత్త సంవత్సరానికి శ్రీకారం చుడతారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, మన జీవన విధానానికి ఒక కొత్త ఆరంభం. భారతదేశంలో ఉగాది ప్రత్యేకత భారతదేశం ఒక విజ్ఞాన వేద భూమి. మన పండుగల వెనుక ఎన్నో శాస్త్రీయ కారణాలు దాగి ఉన్నాయి. ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగా నూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేరుతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాలీలు పొయ్‌లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు. కాల మార్పు ఆరోగ్యానికి సంబంధం ఉగాది. సాధారణంగా చలికాలం నుంచి వేసవికాలానికి మారే ఈ సమయంలో సీజనల్ వ్యాధులు (జలుబు, జ్వరాలు) ఎక్కువగా వస్తాయి. శరీరం బలహీనపడే అవకాశం ఉంటుంది కాబట్టి మన పూర్వీకులు ఉగాది పచ్చడి అనే ఆరోగ్యకరమైన ఆచారాన్ని రూపొందించారు.ఉగాది పచ్చడి ఆరు రుచుల విజ్ఞానం. ప్రతి రుచి మన జీవితానికి, ఆరోగ్యానికి ప్రత్యేకమైన అర్థం కలిగి ఉంటుంది. తీపి (బెల్లం) జీవితం లో సంతోషం, ఆనందంశరీరానికి శక్తిని ఇస్తుంది. చేదు (వేప పువ్వు)జీవితంలో కష్టాలు, బాధలు శరీరాన్ని శుద్ధి చేసి ఇమ్యూనిటీ పెంచుతుంది. పులుపు (చింతపండు) ఆశ్చర్యాలు, అనుభవాలు జీర్ణక్రియకు సహాయం. కారం (మిరప) ఆవేశం, ఉత్సాహం మెటాబాలిజం పెంచుతుంది. ఉప్పు సంబంధాలు, సమతుల్యత శరీర ద్రవ సమతుల్యతను నిలుపుతుంది. వగరు (మామిడి) కొత్త ఆశలు, ప్రారంభంవిటమిన్లు సమృద్ధిగా ఇస్తుంది. ఉగాది పచ్చడి శరీరానికి ఇమ్యూనిటీ పెంచుతూ జీవితంలోని అన్ని అనుభవాలను స్వీకరించమని నేర్పుతుంది. ఉగాది ఒక విజ్ఞాన ఆచారంమన పూర్వీకులు ప్రకృతిని గౌరవిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుతూ, జీవన విలువలను బోధిస్తూ ఇలాంటి పండుగలను రూపొందించారు.ఉగాది కేవలం పండుగ కాదు ఆరోగ్యం, విజ్ఞానం ,సంస్కృతి కలయిక. కానీ నేటి దైనందిన జీవితంలో యువత సంస్కృతిని మరిచిపోతున్నారు. ఫాస్ట్ ఫుడ్, అలవాట్లు పెంచుకుని ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకోవడం విచారకరం. మన సంస్కృతిని, మన ఆరోగ్యాన్ని, మన పర్యావరణాన్ని కాపాడుకుందాం. ఉగాది ఇచ్చే సందేశం జీవితంలో తీపి, చేదు, కారం అన్నీ ఉంటాయి వాటిని సమానంగా స్వీకరించాలి.



జాతీయ దిన పత్రిక
# తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం , 19 మార్చి, 2026


## ఉగాది ముందస్తు వేడుకలు





**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి.18, తరంగాలు**: కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలురు పంచెకట్టులో, బాలికలు లంగావోణీ, చీరలతో సంప్రదాయ శోభను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు – తీపి, చేదు, పులుపు, కారం, ఉప్పు, వగరు – మన జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పండుగ స్ఫూర్తిని పంచారు. ఉగాది సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యోత్సవ్-26 పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 18,తరంగాలు :** స్థానిక పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్ శ్రీ చైతన్యోత్సవ్ --26 పోస్టర్‌ను కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ ఆండ్ కలర్స్ ఆఫ్ సెలెబ్రేషన్స్ అనే థీమ్‌తో రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలో విద్య, వినోదం, సేవ అనే మూడు అంశాలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా, సాంకేతిక ప్రతిభలను వెలికి తీసే వేదికగా ఈ ఉత్సవం నిలుస్తుంది అని, ఇది విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఈ శ్రీ చైతన్యోత్సవ్ --26 లో భాగంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, బ్లడ్ డొనేషన్ క్యాంప్, అనాథాశ్రమాల సందర్శన,క్రీడలు,పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, కోడింగ్ వంటి పోటీలు మరియు పలు సాంకేతిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శ్రీ చైతన్యోత్సవ్--26 ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఎంపీ రఘు రామిరెడ్డి , విద్యా రంగ ప్రముఖులు, సినీ రంగ ప్రముఖులు, సాఫ్ట్వేర్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు డీన్ డాక్టర్ వి. సుదర్శన్, ఏవో వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇన్‌చార్జి ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ చార్యులు, సురేష్, శ్రీకుమార్ తదితరులు, అలాగే అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధుల్లో స్థానిక ఎమ్మెల్యే పక్షపాత వైఖరి

- ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి నిరసన



**తరంగాలు, మార్చి:18, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ నిధుల్లో స్థానిక ఎమ్మెల్యే పక్షపాత వైఖరికి నిరసనగా ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ సర్పంచులు ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్లకు ఒక న్యాయం... ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ సర్పంచ్లకు ఒక న్యాయమా అని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఒక గ్రామంలో ప్రజల శ్రమను మరొక గ్రామ అభివృద్ధికి కేటాయించడం ఎమ్మెల్యేకు తగునా అన్నారు. సర్పంచ్ లా మండల ఫోరం అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మాట్లాడుతూ ఖానాపురం మండలంలో 21 గ్రామ పంచాయితీలు ఉండగా కేవలం 9 గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ పథకంలోని లేబర్ కాంపోనెంట్ కింద గ్రామాల అభివృద్ధి కోసం మెటీరియల్ కాంపోనెంట్ కింద వచ్చే అభివృద్ధి నిధులను పక్క గ్రామాలకు మళ్లించడం అన్యాయమని అన్నారు. అభివృద్ధి నిధులు వస్తాయని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద ప్రజలతో మమేకమవుతూ గ్రామస్తులతో కలిసి దినసరి కూలీలను పెంచి ఉపాధి హామీ పనులను చేస్తే మా గ్రామాల ప్రజల, కూలీల శ్రమ ద్వారా వచ్చిన నిధులను పక్క గ్రామాలకు మళ్లించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనుల్లో గ్రామాల వారీగా గ్రామస్తులు పడిన కష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే డివిజన్ యూనిట్ గా మార్చి గ్రామాల అభివృద్ధికి గండి కొడుతూ అధికార పార్టీ సర్పంచులు గెలిచిన వారికే కేటాయించడం ద్వారా ఎమ్మెల్యే అభివృద్ధి ఏంటో స్పష్టంగా అర్థమవుతుందని మండిపడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని అధికార పార్టీ నాయకులు చేతుల్లోకి తీసుకుంటుంటే తప్పు పట్టాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్, ఈజీఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంటనే స్పందించి ఏ గ్రామానికి ఆ గ్రామంగా కార్మికులు, దినసరి కూలీల , ప్రజల కష్టం ద్వారా వచ్చిన నిధులను ఆయా గ్రామాల అభివృద్ధికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాదావత్ జ్యోతి – బాలకిషన్, బానోత్ వీరన్న, బాధర పోయిన నరేష్, గొంది సుజాత– నాగేశ్వరరావు, కూస రమ– లింగమూర్తి పాల్గొన్నారు.






## థియేటర్ థ్రిల్ ఎంజాయ్ చేయండి

**దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ లేఖ**

ధురంధర్ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు అభిమానులకు బ్యాడ్ న్యూస్. మార్చి 19న మూవీ విడుదల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే ప్రీమియర్స్ ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో ఈ మూవీని విడుదల చేస్తున్నారు. 'ధురంధర్: ది రివెంజ్' ప్రీమియర్‌ను తెలుగులో చూడాలని టికెట్ బుక్ చేసుకున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. పలు మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ప్రీమియర్స్‌ను క్యాన్సిల్ చేశాయి. టికెట్లు బుక్ చేసుకున్న వారికి అమౌంట్ రిఫండ్ కూడా చేశాయి. సాంకేతిక సమస్యలతో తెలుగు వెర్షన్ ప్రీమియర్‌ను రద్దు చేసినట్లు తెలుస్తోంది. గురువారం యథాతథంగా హిందీతో పాటు, తెలుగులోనూ ప్రదర్శించనున్నట్లు సమాచారం. మరోవైపు దర్శకుడు ఆదిత్య ధర్ అభిమానులతో ఆసక్తికర విషయం పంచుకున్నారు. సినిమా చివరివరకూ చూడమని సూచించారు. ఎండ్ క్రెడిట్స్ పడేవరకూ థియేటర్‌లోనే ఉండాలన్నారు. ఈ పోస్ట్‌తో మరో అంశం తెర పైకి వచ్చింది. 'పార్ట్ 3' ఉంటుందంటూ సినీ ప్రియులు పోస్టులు పెడుతున్నారు. 'ప్రియమైన 'ధురంధర్' ఫ్యామిలీ.. సినిమాను మీరెంతో ప్రేమించారు. ప్రతి చిన్న అంశాన్నీ గమనించి, గుర్తించి మెచ్చుకున్నారు. మళ్లీ మళ్లీ చూసి, ఎవరూ గుర్తించలేరనుకున్న అంశాలను కూడా గుర్తించారు. ఈ అందమైన, అంచనా వేయలేని ప్రయాణంలో మా సినిమా మీది అయింది. ఆ తర్వాత దేశానిది.. ప్రపంచానిది కూడా అయింది.

